క్లుప్తంగా

నేడు కొవ్వూరులో మెగా వైద్య శిబిరం

కొవ్వూరు: వాసవీ క్లబ్ కొవ్వూరు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మంటపంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు ఆ సంస్థ అధ్యక్షుడు దేవతు కృష్ణ ప్రసాద్ సోమవారం తెలిపారు. రాజమహేంద్రవరానికి చెందిన ఊపిరితిత్తులు, శ్వాసకోశ వైద్య నిపుణుడు ఎస్‌వీవీ పాపారావు, చెవిముక్కు గొంతు వైద్య నిపుణుడు సామవేదం ఉదయచాణుక్య, జనరల్ వైద్య నిపుణుడు కోట్ల రామ్‌గోపాల్ తేజ, గైనకాలజిస్టు పేపకాయల బీఎస్ మాణిక్యాంబ, పిల్లల వైద్య నిపుణురాలు ఎల్‌కే మహాలక్ష్మి ఈ శిబిరంలో వైద్య సేవలు అందించనున్నట్టు తెలిపారు. అవసరమైన రోగులకు ఉచితంగా మందులు అందజేయనున్నట్టు చెప్పారు.

వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ



బాధితులకు నిత్యావసరాలు అందిస్తున్న మంత్రి దుర్గేష్, సోషల్ సర్వీస్ సెంటర్ సభ్యులు

నిడదవోలు రూరల్: విపత్తుల వేళ బాధితులకు అండగా స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ కొనియాడారు. మండలంలోని రావిమెట్ల గ్రామంలో సోమవారం తాళ్లపాలెం, రావిమెట్ల, కంసాలిపాలెం, సింగవరం గ్రామాలకు చెందిన 1000 మంది వరద ముంపు బాధితులకు నిత్యావసర సరకుల కిట్‌లను మంత్రి దుర్గేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఏలూరు ఆర్సీఎం కతోలిక పీఠంలోని సోషల్ సర్వీస్ సెంటర్ వాటిని సమకూర్చింది. ఆ సంస్థ పీఠాధిపతి డాక్టర్ బిషప్ పొలిమేర జయరాజు పర్యవేక్షణలో జరిగిన ఈ పంపిణీ కార్యక్రమంలో డైరెక్టర్ రెవరెండ్ ఫాదర్ తాతపూడి ఇమ్మానియేలు, నాయకులు వెలగన సూర్యారావు, పోలిరెడ్డి వెంకటరత్నం, తాతపూడి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్య శిబిరాలు


దేవరపల్లి మండలం ధుమంతునిగూడెంలో రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది


కాల్దారిలో రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న వేలివెన్ను పీహెచ్‌సీ డాక్టర్ సృజన

దేవరపల్లి: స్థానిక పీహెచ్‌సీ పరిధిలోని ధుమంతునిగూడెంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 40 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, ఐదుగురికి వైరల్ ఫీవర్స్‌గా నిర్ధారణ జరిగినట్టు వైద్య సిబ్బంది తెలిపారు. అవసరమైన రోగులకు మందులు అందజేసినట్టు హెల్త్ అసిస్టెంట్ ఎం.నరసింహరాజు తెలిపారు. ఆశా వర్కర్లు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సీజన్ జ్వరాలు, వ్యాధులపై అవగాహన కల్పించినట్టు తెలిపారు. ఈ శిబిరంలో ఎంఎల్‌హెచ్‌పీ కె.వినీత, ఏఎన్‌ఎం పి.సీతారత్నం, ఆశాలు పి.రాజేశ్వరి, కె.గ్లోరీ, సిబ్బంది పాల్గొన్నారు.

పాలంగి, కాల్దారి గ్రామాల్లో..

ఉండ్రాజవరం: మండలంలోని పాలంగి, కాల్దారి గ్రామాల్లో సోమవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. కాల్దారిలో వేలివెన్ను పీహెచ్‌సీ డాక్టర్ వై.సృజని, పాలంగిలో డాక్టర్ ఆర్‌ఎస్‌ఎస్‌వీ ప్రసాద్‌లు శిబిరాలకు హాజరైన రోగులకు పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. వర్షాకాలంలో అంటువ్యాధులు, టైఫాయిడ్, కామెర్లు, వాంతులు, విరేచనాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రోగులకు అవగాహన కల్పించారు. పంచాయతీల ఆధ్వర్యంలో వీధుల్లో బ్లీచింగ్ చల్లించారు. సీహెచ్‌వో సుబ్రహ్మణ్యం, ఆరోగ్య పర్యవేక్షకులు జిన్నూరి శ్రీనివాసు, కె.సుభాషిణి, కాపా నాగరాజు, అనూష, బి.శ్రీనివాసు, కె.బుల్లి వెంకమ్మ, మహాలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆభరణాల చోరీ కేసులో ముగ్గురి అరెస్టు

చాగల్లు: ఇటీవల ఓ మహిళ మెడలో నుంచి బంగారం ఆభరణాలను దొంగిలించిన ముగ్గురిని కొవ్వూరు రూరల్ సీఐ పి.విజయబాబు ఆధ్వర్యంలో చాగల్లు ఎస్సై నరేంద్ర అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో రాజానగరం మండలం కొంతమూరు గ్రామానికి చెందిన వేమగిరి హరీష్, రామిశెట్టి నాగేశ్వరరావు, మోర్త వెంకటేష్ అనే వారున్నారు. గత నెల 28వ తేదీ ఉదయాన్నే గారపాటి సంపూర్ణ ప్రభావతి అనే మహిళ పశివేదల నుంచి నెలటూరు వైపునకు వాకింగ్ చేస్తూ వెళుతోంది. దారి కాచిన పై ముగ్గురూ ఆమె మెడలోని రూ.రెండు లక్షల విలువైన బంగారు ఆభరణాలను అపహరించుకుపోయారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు చాగల్లు పోలీసులు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి చోరీ సొత్తును రికవరీ చేశారు. నిందితులు ముగ్గురినీ నిడదవోలు కోర్టులో హాజరు పరచగా మేజిస్ట్రేట్ వారికి 14 రోజుల రిమాండ్ విధించినట్టు చాగల్లు ఎస్సై నరేంద్ర తెలిపారు.


దేవరపల్లి మండలం యాదవోలు పీహెచ్‌సీ వద్ద రోగులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు


దేవరపల్లిలో మహానేత వైఎస్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ దుర్గారావు, జెడ్పీటీసీ సభ్యురాలు పొట్రి స్వర్ణలత, వైఎస్సార్ సీపీ శ్రేణులు


పెరవలి మండలం ఖండవల్లిలో వైఎస్ విగ్రహానికి ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్ తదితరుల నివాళి


నల్లజర్ల మండలం అనంతపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు

మహానేత చిరస్మరణీయుడు

- మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు
- డివిజన్ వ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌కు నివాళి
- పలు చోట్ల సేవా కార్యక్రమాలు
- శ్రద్ధాంజలి ఘటించిన వైఎస్సార్ సీపీ శ్రేణులు

కొవ్వూరు: తెలుగు జాతి వికాసానికి ఎంతగానో పాటు పడిన దివంగత మహా నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిరస్మరణీయుడని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి తలారి వెంకట్రావు అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతిని సోమవారం ఆ పార్టీ నాయకులు కొవ్వూరు డివిజన్ వ్యాప్తంగా నిర్వహించారు. కొవ్వూరు మెరకవీధి, మెయిన్ రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి తలారితో పాటు పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మునిసిపల్ చైర్ పర్సన్ బావన రత్నకుమారి, మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, చాగల్లు ఎంపీపీ మట్టా వీరాస్వామి, వైఎస్సార్ సీపీ కొవ్వూరు, చాగల్లు మండల శాఖల అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, చెల్లింకుల దుర్గా మల్లేశ్వరరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ వల్లభిశెట్టి శ్రీనివాస్, జుట్టా ఏడు కొండలు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని పెనకనమెట్ట సావరంలో ఏఎంసీ మాజీ చైర్మన్ బండి పట్టాభి రామారావు (అబ్బులు) ఆధ్వర్యంలోను, దొమ్మేరులో ముదునూరి నాగరాజు ఆధ్వర్యంలోను నిర్వహించిన వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. దొమ్మేరులో సొసైటీ మాజీ అధ్యక్షుడు ముదునూరి సూర్యనారాయణరాజు, సర్పంచ్ తానేటి కుమారి పాల్గొన్నారు. దొమ్మేరు సావరంలో జెడ్పీటీసీ సభ్యురాలు బొంతా వెంకటలక్ష్మి, వాడపల్లిలో ఉప సర్పంచ్ లంకదాసు సముద్రం, కుమారదేవంలో గౌరిజాల పేర్రాజు, ధర్మవరంలో జలాది రవికుమార్, అనపర్తి సాగర్, పశివేదలలో పరిమి సోమరాజు ఆధ్వర్యంలో దివంగత మహానేతకు నివాళి అర్పించారు.

నిడదవోలులో..

నిడదవోలు: దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలోని, వైఎస్సార్ నగర్‌లోని ఆయన విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు, ఆ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలోని రోగులు, వారి సహాయకులకు శ్రీనివాస్‌నాయుడు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌నాయుడు మాట్లాడుతూ పేద విద్యార్థులను డాక్టర్లు, ఇంజినీర్లుగా తయారు చేసిన మహానుభావుడు వైఎస్సార్ అని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్ చైర్మన్ యలగాడ బాలరాజు, జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు, పెరవలి ఎంపీపీ ఎంపీపీ కార్చర్ల ప్రసాద్, నాయకులు గాజుల రంగారావు, పాలయ్య, ఎస్‌కే వజీరుద్దీన్, సుంకవల్లి శ్రీహరి, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవరపల్లి: దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని గోపాలపురం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో వైఎస్సార్ సీపీ శ్రేణులు నిర్వహించాయి. వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వృద్ధులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. ప్రభుత్వాసుపత్రుల్లోని రోగులకు పండ్లు, రొట్టెల పంపిణీ చేశారు. స్థానిక బస్టాండ్ వద్ద గల వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ కేవీకే దుర్గారావు, జెడ్పీటీసీ సభ్యురాలు పొట్టి స్వర్ణలత, ఏఎంసీ మాజీ చైర్మన్ గన్నమని జనార్ధనరావు, వైస్ ఎంపీపీ సాదే సుబ్బారావు, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దుగ్గిన గంగాధర్, ఎంపీటీసీ సభ్యురాలు పల్లికొండ రామలక్ష్మి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు కడిమి రాజు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. యాదవోలులో వైఎస్సార్ విగ్రహానికి సర్పంచ్ సున్నం వరప్రసాద్, పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షులు అనిశెట్టి సూర్యచంద్రరావు, మైనార్టీ సెల్ చైర్మన్ షేక్ ముస్తఫా, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎలికే నాగశ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు తమ్మిరెడ్డి నాగ ప్రసన్న, కొమారపు హారిక జ్యోతి పూలమాలలు వేసి నివాళులు నివాళులు అర్పించారు. అనంతరం యాదవోలు పీహెచ్‌సీలో రోగులకు పండ్లు, రొట్టెలు, దుప్పట్లు పంపిణీ చేశారు. యర్నగూడెంలో ఏఎంసీ మాజీ చైర్మన్ నరహరిశెట్టి రాజేంద్రబాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎంపీటీసీ సభ్యులు బొంతా చినబాబు, గంగవరపు రత్నావతి, ఉపసర్పంచ్ నరహరిశెట్టి దొరబాబు, నరహరిశెట్టి సుధాకర్, తదితరులు పల్గొన్నారు.

నల్లజర్ల: మండలంలోని అనంతపల్లి జంక్షన్‌లోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కలం సత్యనారాయణ, బంక అప్పారావు, బళ్ల నాని, ప్రత్తి మురళి, వలిరెడ్డి అర్జున్, జాదుల దుర్గారావు, చిక్కాల నాగేశ్వరరావు, చిట్లా వెంకటేశ్వరరావు, ప్రత్తి శ్రీనుబాబు, యజ్జవరపు శివకుమార్, యడ్లపల్లి మంగరాజు, గొర్రెల సాంబశివనాయుడు తదితరులు పాల్గొన్నారు. అలాగే పోతవరం, తూర్పు చోడవరం, తెలికిచెర్ల, దూబచర్ల, ప్రకాశరావుపాలెం, పుల్లలపాడు, అయ్యవరం గ్రామాల్లోనూ వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి.

పెరవలి: మండలంలోని పెరవలి, ఖండవల్లి, పిట్టల వేమవరం, కానూరు, ముక్కామల, కానూరు అగ్రహారం, అజ్జరం, అన్నవరప్పాడు గ్రామాల్లోని వైఎస్ విగ్రహానికి ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యురాలు కొమ్మిశెట్టి రామాంజని, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

చాగల్లు: మండలంలోని బ్రాహ్మణగూడెంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అత్కూరి దొరయ్య పూలమాల వేసి నివాళి అలర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ప్రత్తిపాటి వెంకటేశ్వరరావు, ఉండవల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఊనగట్ల కార్యక్రమంలో సర్పంచ్ మట్టా వెంకటరావు, వీరవల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. చంద్రవరంలో సర్పంచ్ మద్దిపాటి శ్రీరామమూర్తి, గౌరిపల్లిలో తాళ్లూరి సత్యనారాయణ ఆధ్వర్యంలోను, చిక్కాల, కలవలపల్లి తదితర గ్రామాల్లో వైఎస్సార్ సీపీ స్థానిక నేతల ఆధ్వర్యంలో వైఎస్‌కు నివాళి అర్పించారు.

తాళ్లపూడి: మండలంలోని పోచవరంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, మలకపల్లిలో పార్టీ మండల మాజీ కన్వీనర్ కుంటముక్కల కేశవనారాయణ, వేగేశ్వరపురంలో సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశు రామారావు, పెద్దేవంలో ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు ఆధ్వర్యంలోను మహానేత వైఎస్ వర్ధంతి నిర్వహించారు. ఇక గజ్జరంలో సర్పంచ్ గండి రాంబాబు, అన్నదేవరపేటలో సర్పంచ్ ఎలిపే సుధారాణి, పోశిన శ్రీకృష్ణదేవ రాయులు, ప్రక్కిలంకలో యాళ్ల బాబురావు, తిరుగుడుమెట్ట, తాళ్లపూడి గ్రామాల్లో పార్టీ స్థానిక నాయకుల ఆధ్వర్యంలోను వైఎస్‌కు నివాళి అర్పించారు.

ఉండ్రాజవరం: జిల్లా వ్యవసాయ సలహామండలి మాజీ చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, సర్పంచ్ మెండే వెంకట్రావు సారథ్యంలో ఉండ్రాజవరంలో మహానేతకు నివాళి అర్పించారు. మోర్తలో సర్పంచ్ చిటికెన సుజని, వైస్ ప్రెసిడెంట్ రాంసందీప్, ఎంపీటీసీ సభ్యురాళ్లు జానీ నాగలక్ష్మి, వెలిగట్ల రాణి ఆధ్వర్యంలోను, తాడిపర్రులో వైఎస్సార్ సీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు కరుటూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలోను, దమ్మెన్నులో సర్పంచ్ గురజర్ల సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు గెద్దం రామకృష్ణ ఆధ్వర్యంలోను, కాల్దారిలో వైస్ ఎంపీపీ చెట్టే నవీన్, బొండల మహాలక్ష్మడు ఆధ్వర్యంలో వైఎస్ వర్ధంతి నిర్వహించారు. అలాగే పాలంగిలో దొడ్డా సూర్యనారాయణ, వెలగదుర్రులో చోళ్ల శ్రీను, గోపి పెద సత్యనారాయణ, సత్యవాడలో ఐవీఎస్ రాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

నిడదవోలు రూరల్: కోరుమామిడి, తాడిమళ్ల, కాటకోటేశ్వరం, కంసాలిపాలెం, అట్లపాడు, పెండ్యాల, జీడిగుంట గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తాడిమళ్లలో ఎంపీపీ తిరుమళ్ల భాగ్యలక్ష్మి, అట్లపాడులో జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు, కోరుమామిడిలో వైస్ ఎంపీపీ కానుబోయిన ప్రభావతి, సర్పంచ్ అంబటి గోపమ్మ, పార్టీ నాయకులు వింతా గంగాధర్‌రెడ్డి, శేషు, రాపాక వెంకట్రావు, కాటకోటేశ్వరంలో బొనిగే వెంకట్రావు, పెండ్యాలలో ఉప్పులూరి రామకృష్ణాంజనేయులు, జీడిగుంటలో జువ్వల చక్రధర్, పాతాల ఆనంద్, వివిధ గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.


కొవ్వూరు మెరక వీధిలో వైఎస్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తలారి వెంకట్రావు, నాయకులు


నిడదవోలు వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యాలయంలో వైఎస్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు, మున్సిపల్ చైర్మన్ తదితరుల నివాళి


తాళ్లపూడి మండలం మలకపల్లిలో..


చాగల్లు మండలం ఊనగట్లలో..


ఉండ్రాజవరంలో బూరుగుపల్లి సుబ్బారావు, వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో..

మృతుల కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ

దేవరపల్లి: యర్నగూడెంలో ఇటీవల మృతి చెందిన రెండు కుటుంబాలను సోమవారం మాజీ మంత్రి తానేటి వనిత పరామర్శించారు. వైఎస్సార్ సీపీ నాయకుడు, సర్పంచ్ బొంతా భరత్‌బాబు మాతృమూర్తి ఝాన్సీ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. సర్పంచ్ భరత్‌బాబు, కుటుంబ సభ్యులను మాజీ మంత్రి వనిత పరామర్శించి, ఝాన్సీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదే గ్రామంలో మణికంఠ కేబుల్ నెట్‌వర్క్ అధినేత టీబీఎస్‌ఎన్ రెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులను కూడా మాజీ మంత్రి వనిత పరామర్శించి, రామచంద్రారెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ మండలశాఖ అధ్యక్షులు కూచిపూడి సతీష్, ఏఎంసీ మాజీ చైర్మన్లు గన్నమని జనార్దనరావు, నరహరిశెట్టి రాజేంద్రబాబు, ఎంపీటీసీ సభ్యుడు సత్తి జగదీశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



యర్నగూడెంలో రామచంద్రారెడ్డి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న మాజీ మంత్రి తానేటి వనిత

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు

పట్టించుకోని అధికారులు


దేవరపల్లిలో గట్టుపై నుంచి ఊర చెరువులోకి వంగిన విద్యుత్ స్తంభం

దేవరపల్లి: స్థానిక విద్యుత్ వినియోగదారులు సమస్యలు ఎదర్కొంటున్నారు. ఆ శాఖ అధికారుల పనితీరుపై వినియోగదారులే కాదు, ప్రజాప్రతినిధులు కూడా అసంతృప్తితో ఉన్నారు. సక్రమంగా పని చేయకపోతే ఇక్కడ నుంచి బదిలీ చేయించుకుని వెళ్లిపోండని ట్రాన్స్‌కో సిబ్బందిని హెచ్చరించిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయినా అధికారుల్లో మార్పు రాకపోవడంతో వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు. దేవరపల్లిలోని ఊర చెరువు గట్టుపై సుమారు ఆరేళ్ల క్రితం విద్యుత్ స్తంభాలు వేసి వీధిలైట్లు ఏర్పాటు చేశారు. వాటిలో మూడు స్తంభాలు రెండేళ్ల క్రితం చెరువులోకి వంగి తీగలు చెట్ల కొమ్మల్లో చిక్కుకుపోయాయి. వీధిలైట్లు వెలగడం లేదు. ఒక స్తంభం పూర్తిగా చెట్టుపై పడి తీగలు వేలాడుతున్నాయి. సాయం సమయంలో కొందరు ఆకతాయిలు చెట్టు ఎక్కి ఆటలాడుతున్నారు. ఆ సమయంలో తీగలు తగిలి ఎటువంటి ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు భయపడుతున్నారు. వీధిలైట్లు పనిచేక చెరువు గట్టు అంధకారంగా ఉంది. థియేటర్ సెంటర్ నుంచి మూడు రోడ్ల జంక్షన్‌కు చెరువు గట్టు దగ్గర దారి కావడంతో ఎక్కువ మంది ఈ దారిలో రాత్రీ పగలూ వెళుతుంటారు. చెరువు గట్టు ముళ్లపొదలతో ఉండడం వల్ల విషసర్పాలు తిరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా ఇక్కడి విద్యుత్తు స్తంభాలను పరిశీలించి వంగిన స్తంభాలను నిలబెట్టి వీధిలైట్లు వెలిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.


చెరువు గట్టున చెట్టును ఆనుకుని ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం

చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం


ఖండవల్లిలో గోవింద్‌కు ఆర్థిక సహాయం అందిస్తున్న జనసేవక్ ఫౌండేషన్ సభ్యులు

ఉండ్రాజవరం: పెరవలి మండలం ఖండవల్లికి చెందిన కంతేటి గోవిందు ఆరు నెలల చిన్నారి అనారోగ్యంతో బాధపడుతూ విజయవాడలోని రెయిన్‌బో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆ చిన్నారి వైద్యానికి ఉండ్రాజవరం మండలం కె.సావరానికి చెందిన జనసేవక్ ఫౌండేషన్ సభ్యులు సోమవారం రూ.10,000 ఆర్థిక సహాయాన్ని గోవింద్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వర్రే రమేష్, నార్ని దుర్గారావు, మీసాల సురేష్, బసవా రాజారత్నం, నార్ని వెంకట్రావు, నాగిరెడ్డి నాని తదితరులు పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్ బర్త్‌డే సందర్భంగా సేవా కార్యక్రమాలు

నిడదవోలు: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదినం సందర్భంగా సోమవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. జనసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్, వైద్యులు ప్రారంభించారు. అనంతరం స్థానిక మానసిక దివ్యాంగుల కేంద్రం (హృదయాలయం) నిర్వహణకు నిత్యావసర సరకులను మంత్రి అందజేశారు. పారిశుద్ధ్య కార్మికులకు, దివ్యాంగులకు దుస్తులు పంపిణీ చేశారు.

పెరవలి: మండలంలోని కాకరపర్రు ఉన్నత పాఠశాలలో మంత్రి దుర్గేష్ మొక్కలు నాటి, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. పెరవలిలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి, పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. తీపర్రులో జనసేన నాయకుడు ప్రత్తిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో 150 మంది పేదలకు దుప్పట్లు, మొక్కలు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు పాల్గొన్నారు

కొవ్వూరు: స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కొవ్వూరు పట్టణంలో కొద్దిసేపు రోడ్లను శుభ్రం చేశారు. మెరక వీధి వినాయకుడి గుడి వద్ద జనసేన పట్టణ శాఖ అధ్యక్షుడు డేగల రాము ఆధ్వర్యంలో యువకులు రక్తదానం చేశారు.

నల్లజర్ల: జనసేన ఆధ్వర్యంలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు నల్లజర్ల బస్టాండ్ వద్ద మొక్కలు నాటారు. ఇక్కడ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. 50 మంది అభిమానులు రక్తదానం చేశారు. జనసేన గ్రామ కమిటీ అధ్యక్షుడు కేతిరెడ్డి వినాయక్, నక్కా హరికృష్ణ ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. గ్రామంలోని పేదలకు అన్నదానం చేశారు.

తాళ్లపూడి: మండలంలోని వేగేశ్వరపురంలో సుమారు 30 మంది పేద మహిళలకు జనసేన కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి టీవీ రామారావు చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. అలాగే జనసేన నాయకుడు దేవన సత్తిబాబు తదితరుల ఆధ్వర్యంలో ఆ గ్రామ హైస్కూల్ విద్యార్థులు 500 మందికి ఎగ్జామ్ ప్యాడ్‌లు, పెన్నులు అందజేశారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు. తాళ్లపూడిలో మొక్కలు పంపిణీ చేశారు.

దేవరపల్లి: స్థానిక పీహెచ్‌సీలోని రోగులకు జనసేన శ్రేణులు పండ్లు, రొట్టెలు అందజేశారు. 15 పేద కుటుంబాలకు ఒకొక్కరికి 25 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డి. సువర్ణరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కంబాల సత్తిబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

కోటసత్తెమ్మ వారికి సారె సమర్పణ


సారె సమర్పించేందుకు వచ్చిన జిల్లా బ్రాహ్మణమిత్ర సేవా సంఘం సభ్యులు

నిడదవోలు రూరల్: శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని సోమవారం తిమ్మరాజుపాలెంలోని కోటసత్తెమ్మ వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా బ్రాహ్మణమిత్ర సేవా సంఘం ఆధ్వర్యంలో భక్తులు అమ్మవారికి సారె తీసుకు వచ్చారు. ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఈఓ, అసిస్టెంట్ కమిషనర్ వి.హరిసూర్యప్రకాష్, ప్రధానార్చకుడు అప్పారావు శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

రోగికి ఆర్థిక సాయం

తాళ్లపూడి: మండలంలోని పైడిమెట్ట గ్రామానికి చెందిన అనారోగ్య బాధితుడు దేవరపల్లి కిషోర్ కుటుంబానికి సోమవారం ఆ గ్రామానికి చెందిన జగ్జీవన్ సమాఖ్య అనే సంస్థ రూ.10 వేల ఆర్థిక సాయం అందజేసింది. ఉపాధ్యాయుడు దున్నా దుర్గారావు, ఇతర సభ్యుల చేతుల మీదుగా ఈ మొత్తాన్ని అందజేశారు. ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో కిషోర్ ఇల్లు కాలిపోవడమే గాకుండా, అతడు పక్షవాతంతో బాధపడుతూ ఇంటి వద్దే ఉంటున్నాడు. కార్యక్రమంలో జగ్జీవన్ సమాఖ్య సభ్యులు దేవరపల్లి రమేష్, మద్దిపాటి వేణు తదితరులు పాల్గొన్నారు.